


ధరలు, నిరుద్యోగం రైతు కార్మిక సమస్యలపై సిపిఐ నిరంతర పోరు

ప్రజాపక్షం
జిల్లా అనుబంధం
నల్లగొండ సూర్యాపేట యాదాద్రి

సోమవారం | 22 జూన్ , 2026 | పేజీలు : 06

రచ్చగా మారిన 'ఖాకీ' లైంగిక వేధింపుల పర్వం
బాస్ కినుక వెనుక మతలబు ఏంటో...?

# ఆ ఏపిసోడ్‌కు అంతం లేదా?!




ప్రజాపక్షం/సూర్యాపేట : పెన్‌పహాడ్ మండల ఎస్‌ఐ కస్తాల గోపికృష్ణ మొదటి నుండి దూకుడుగా వ్యవహరించడంతో వివాదాస్పదుడిగా పేరు పడింది. అధికార పార్టీ నాయకులు ఏది చెబితే అది వింటూ జీ హుజూర్‌లా వ్యవహరిస్తున్నారని ఇతర రాజకీయ పార్టీల నాయకులు బహిరంగంగానే ఆరోపిస్తున్నారు. స్టేషన్‌ను పంచాయితీలకు అడ్డాగా మార్చి పెద్ద మొత్తంలో డబ్బులు వసూలు చేస్తున్నారని ఈ మండల పరిధిలో మూసీ పరివాహక ప్రాంతం ఉండడంతో అక్రమ ఇసుక రవాణాను అడ్డుకోకుండా అడ్డగోలుగా నెలవారీ మామూళ్ళు వసూలు చేస్తూ జేబులు నింపుకుంటున్నారని ఆయా పత్రికల్లో పెద్దఎత్తున వరుస కథనాలు కూడా వచ్చాయి. ఇదిలా ఉంటే సదరు ఎస్‌ఐపై లైంగిక వేధింపుల ఆరోపణలు పెద్దఎత్తున వినిపిస్తున్నాయి. ఎస్‌ఐ గోపికృష్ణ తన అమ్మమ్మ ఊరు అదే మండలంలోని చెట్లముకుందాపురం కావడంతో అతడి విద్యాభ్యాసం అక్కడే కొనసాగడంతో అదే మండలంలోని న్యూబంజారహిల్స్ తండకు చెందిన నూనావత్ సుధాకర్‌లు మంచి స్నేహితులు. అలాగే ఈ ఇరువురు ఏఆర్ కానిస్టేబుల్స్‌గా ఒక్కసారే ఎంపికయ్యారు. గోపికృష్ణ ఎస్‌ఐ అయిన తరువాత పెన్‌పహాడ్ మండలానికి బదిలీ అయి రావడంతో సుధాకర్ నివాసానికి తరచూ వస్తూ అతడి భార్య శ్రీదేవితో పరిచయం ఏర్పడి అక్రమ సంబంధం పెట్టుకున్నాడని ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి. ఇదే విషయం సుధాకర్ శనివారం సూర్యాపేట జిల్లా కేంద్రంలో మీడియా సమావేశంలో కన్నీరుమున్నీరుగా విలపిస్తూ తన భార్య ఎస్‌ఐ గోపికృష్ణ మధ్య అక్రమ సంబంధం ఉందని ఆరోపించారు. ఇదేమని ప్రశ్నించినందుకు తనపై అక్రమ గంజాయి రవాణా కేసు బనాయించి జైలుకు పంపాడని చెప్పారు. అతడి వేధింపులు భరించలేక తన భార్య పిల్లలను, తల్లిదండ్రులను వదిలి హైదరాబాద్‌లో తలదాచుకొని కూలీనాలి పనిచేసుకుంటూ జీవనం సాగిస్తున్నానని తెలిపారు. ఎస్‌ఐ గోపికృష్ణ నుండి తనకు ప్రాణహాని ఉందని పోలీసు ఉన్నతాధికారులు స్పందించి అతనిపై చర్యలు తీసుకోవాలని వేడుకున్నారు. ఇతడికి కొంతమంది గిరిజన నాయకులు మద్దతుగా నిలిచారు.

**ఇదిలా ఉంటే...**

ఎస్‌ఐ గోపికృష్ణపై తన భర్త సుధాకర్ చేసిన ఆరోపణలను భార్య శ్రీదేవి తన అత్తామామలతో కలిసి పెన్‌పహాడ్ మండల కేంద్రంలో మీడియా ముందుకు వచ్చి తీవ్రంగా ఖండించారు. ఎస్‌ఐ తనకు అన్నలాంటి వాడని కావాలనే తప్పుడు ఆరోపణలు చేస్తున్నాడని ఆమె వాపోయారు. తాను ఎవరితో మాట్లాడినా వారితో అక్రమ సంబంధం కట్టేవాడని ఆవేదన వెలుబుచ్చింది. తన భర్త తరుచూ వేధిస్తూ తన ఫోన్‌ను లాక్కోవడంతో ఎస్‌ఐ గోపికృష్ణ నాకు ఒక పాత ఫోన్ కొని ఇచ్చాడని ఫ్యామిలీ ఫ్రెండ్ కావడంతోనే ఈ సహాయం చేయడం జరిగిందన్నారు. ఇదే విషయాన్ని సుధాకర్ తల్లిదండ్రులు కూడా తీవ్రంగా ఖండించారు. ఎస్‌ఐ గోపికృష్ణను బదనాం చేసేందుకే తన కుమారుడు సుధాకర్ భార్యభర్తల వివాదంలోకి లాగాడని ఆరోపించారు. తన కోడులును, ఇల్లును వదిలి మరో మహిళను పెండ్లి చేసుకొని ఉంటున్నాడని చెప్పారు.

సోషల్‌మీడియాతోపాటు ప్రింట్, ఎలక్ట్రానిక్ మీడియాలో ఎస్‌ఐ కస్తాల గోపికృష్ణపై అవినీతి, లైంగిక ఆరోపణలపై వరుస వార్తా కథనాలు వస్తున్నా జిల్లా పోలీస్ బాస్ కినుకు వహించడం వెనుక మతలబు ఏంటన్నది జిల్లాలో పెద్దఎత్తున చర్చ సాగుతుంది. గత నెల రోజుల క్రితం సూర్యాపేట పట్టణంలో ఓ ఎస్‌ఐపై లైంగిక వేధింపుల ఆరోపణలు రావడంతో పలు పత్రికల్లో వచ్చిన కథనాలను మరుసటి రోజే స్పందించి ఇందులో వాస్తవం లేదని తేల్చి పోలీసులపై తప్పుడు వార్తలు ప్రచురిస్తే చట్టరిత్యా చర్యలు తీసుకుంటామని హెచ్చరిస్తూ ప్రకటన జారీ చేసిన జిల్లా ఎస్‌పి కె. నరసింహా ఈ వ్యవహారంపై నెల రోజుల నుండి ఎందుకు స్పందించడం లేదని సొంత పోలీస్ శాఖలోనే చర్చ సాగుతుంది. జిల్లా పోలీస్ బాస్ ఇప్పటికైనా స్పందిస్తూ ఈ ఏపిసోడ్‌కు ముగింపు పలుకాలని ప్రజలు కోరుతున్నారు.

సూర్యాపేట నియోజకవర్గంలోని పెన్‌పహాడ్ ఎస్‌ఐ కస్తాల గోపికృష్ణ పై గత నెల రోజులుగా వరుసగా అవినీతి ఆరోపణలు, లైంగిక వేధింపులు వెల్లువెత్తుతున్నాయి. సోషల్ మీడియాతో పాటు ప్రింట్, ఎలక్ట్రానిక్ మీడియా వేదికగా రచ్చ సాగుతుంది. ఇంత జరుగుతున్నా జిల్లా పోలీస్ బాస్ కె. నరసింహ దీనిపై స్పందించకపోవడం వెనుక మతలబు ఏంటన్నది జిల్లాలో పెద్దఎత్తున చర్చనీయాంశంగా మారింది.





## నల్లగొండలో నీట్‌కు 283మంది డుమ్మా

7 కేంద్రాల్లో 1,782 మంది హాజరు

సూర్యాపేట జిల్లాలో మొత్తం 908 మంది విద్యార్థులకు గాను 763 మంది విద్యార్థులు హాజరు కాగా 145 మంది విద్యార్థులు గైర్హాజరు




## యోగాతోనే సంపూర్ణ ఆరోగ్యం





నకిరేకల్ వివిఎం పాఠశాలలో ప్రభుత్వ విప్ వేముల వీరేశం యోగా
నల్లగొండ మేకల అభినవ్ స్టేడియంలో కలెక్టర్ యోగాసనాలు



## కవి భూషణ బిరుదుతో సత్కారం

**ప్రజాపక్షం/భూదాన్ పోచంపల్లి :** పోచంపల్లి మండలం గౌస్ కొండ గ్రామానికి చెందిన డా పాండాల మహేశ్వర్ గౌడ్‌కు శ్రీ మహతీ సాహితీ కవి సంగమం కరీంనగర్ సంస్థ కవి భూషణ బిరుదుతో ఘనంగా సత్కరించింది. హైదరాబాద్‌లోని రవీంద్ర భారతి కాన్ఫరెన్స్ హాలులో ఆదివారం ఆ సంస్థ ఆరవ వార్షికోత్సవ వేడుకల సందర్భంగా సోషల్ మీడియాలో అరవై రోజులు నిర్వహించిన కవితా యజ్ఞంలో దాదాపు వందమంది కవులు పాల్గొన్న కార్యక్రమంలో సృజనాత్మక శక్తిని పరిశీలించి వివిధ కవులకు మహతీ సాహితీ కవిసంగమం అధ్యక్షులు అడిగొప్పుల సదయ్య కవులకు బిరుదులను ప్రధానం చేశారు. వారిలో డా.పాండాల మహేశ్వర్ అవార్డు అందుకున్నారు. ముక్కా సత్య నారాయణ, డీఎస్పీ మహాలక్ష్మీ న్యాయ కంటి నరసింహ శర్మ ఉభయ తెలుగు రాష్ట్రాల అవార్డు గ్రహీతలను ఘనంగా సత్కరించారు.

## భార్య కాపురానికి రావాలని సెల్ టవర్ ఎక్కి హల్ చల్



**ప్రజాపక్షం/భూదాన్ పోచంపల్లి :** భార్య కాపురానికి రావాలని బెదిరిస్తూ సెల్ఫోన్ నెట్వర్క్ టవర్ ఎక్కి ఒక యువకుడు హల్చల్ చేశాడు. పోచంపల్లి పట్టణానికి చెందిన కరగల్ల బాలస్వామి కొన్ని రోజుల క్రితం భార్యతో గొడవ పడడంతో పిల్లలతో భార్య పుట్టింటికి వెళ్ళిపోయింది. తీవ్ర మనస్థాపానికి గురి అయిన బాధితుడు ఆదివారం ప్రభుత్వ హాస్పిటల్ ప్రక్కనగల సెల్ టవర్ ఎక్కి కాసేపు క్రిందకి దూకి చస్తానని హైడ్రామా ఆడాడు. సమాచారం అందుకున్న పోలీసులు ఘటనా స్థలానికి చేరుకొని బాధితుడి భార్యతో ఫోన్లో మాట్లాడి రప్పించారు. పిల్లలను చూసిన తను వెంటనే కిందికి దిగాడు ఘటనా స్థలంలో పెద్ద ఎత్తున జనం గుమికూడారు.

## డబ్బులు ఇవ్వాల్సిన అవసరం లేదు

**ప్రజాపక్షం/చివ్వెంల :** ప్రభుత్వ పథకాల కోసం ఎవరికి డబ్బులు ఇవ్వాల్సిన అవసరం లేదని ఏఐసిసి సభ్యులు రాంరెడ్డి సర్వోత్తమ్ రెడ్డి అన్నారు. ఆదివారం మండలంలోని గుంపుల తిరుమలగిరి గ్రామంలో మూగ శ్రీనివాస్ రెడ్డి మంజుల ఇందిరమ్మ ఇల్లు గృహ ప్రవేశం కార్యక్రమంలో ఆయన హాజరై మాట్లాడారు. అర్హులైన ప్రతి ఒక్కరికి సంక్షేమ పథకాలు అందుతాయన్నారు. ఇందిరమ్మ ఇండ్లు దశలవారీగా నియోజక వర్గానికి 3500 ఇండ్లు మంజూరు చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షుడు ధరావత్ వీరన్న నాయక్, గ్రామ సర్పంచ్ కొదమగండ్ల నగేష్, నాయకులు దుబ్బాక ప్రభాకర్ రెడ్డి, పిట్ట వెంకటరెడ్డి, నల్లబోలు రాఘవరెడ్డి, కంచర్ల సుధాకర్ రెడ్డి, మంచి కంటి గోపిరెడ్డి పాల్గొన్నారు.



## ఉచిత వైద్య శిబిరాలను పేద ప్రజలు సద్వినియోగం



**ప్రజాపక్షం/ మిర్యాలగూడ:** మిర్యాలగూడ పట్టణ కేంద్రంలోని నవజ్యోతి పాఠశాలలో జన విజ్ఞాన వేదిక ఆధ్వర్యంలో ఆదివారం పేద ప్రజల కొరకు ఫీట్స్, పక్షవాతం, బీపీ, షుగర్ వ్యాధుల ఉచిత ఆరోగ్య వైద్య శిబిరం నిర్వహించారు. ఈ శిబిరంలో పాల్గొన్న 265 మంది పేద రోగులను ప్రముఖ న్యూరో ఫిజీషియన్ డాక్టర్ గోపాలం శివన్నారాయణ, డాక్టర్ సాహితి పరీక్షించి వైద్య సలహాలు అందించారు. శిబిరానికి విచ్చేసిన పేద రోగులకు నాలుగు నెలలకు సరిపడా మందులను రంగా ధనమ్మ, రంగా శ్రీనివాసుల జ్ఞాపకార్థం రంగా హరి నాథ్, రంగా రంజిత్, శ్రీకర్ ఉచితంగా అందజేశారు. ఈ సందర్భంగా జన విజ్ఞాన వేదిక జిల్లా అధ్యక్షులు సుదర్శన్ రెడ్డి, రమణారెడ్డి, కోలా శ్రీనివాస్ మాట్లాడుతూ, తదుపరి ఆరోగ్య శిబిరం అక్టోబర్ 18 నాడు నిర్వహించబడుతుందని తెలియజేశారు. మిర్యాలగూడ పరిసర ప్రాంతంలోని పేద రోగులు ఈ అవకాశాన్ని వినియోగించుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో చాపల శ్రీనివాస్, కృష్ణారావు, సురేష్, నక్క శ్రీనివాస్, శ్రీనివాస చారి, శోభారాణి, మహిత, నసీమా, భసత్యనారాయణ, బక్క శ్రీనివాసచారి, కోటిరెడ్డి రవి తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ రైతు వ్యతిరేక విధానాలు సరికాదు



**ప్రజాపక్షం/అర్వపల్లి :** కాంగ్రెస్ ప్రభుత్వం రైతు వ్యతిరేక విధానాలను తీవ్రంగా ఖండిస్తున్నట్లు బిఆర్ఎస్ మండల అధ్యక్షులు గుండగాని సోమయ్య తెలిపారు. ఆదివారం మండల కేంద్రంలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. ప్రతి పంటను కొనుగోలు చేస్తామని ఎన్నికల సమయంలో హామీ ఇచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం, ఇప్పుడు రైతులు పండించిన పంటలను కొనుగోలు చేయబోమని చెప్పడం రైతులను తీవ్ర నిరాశకు గురిచేస్తోందన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చేస్తున్న వ్యాఖ్యలు రైతాంగానికి అన్యాయం చేసే విధంగా ఉన్నాయని విమర్శించారు. ప్రతిపక్షంలో ఉన్నప్పుడు రైతు సమస్యల పరిష్కారానికి రూ.10వేల కోట్లు సరిపోతాయని చెప్పిన నాయకులు, ఇప్పుడు అధికారంలో ఉండి రైతులను ఆదుకోవడంలో విఫలమయ్యారని అన్నారు. ఈ కార్యక్రమంలో మండల ప్రధాన కార్యదర్శి వల్లపు గంగయ్య, మండల నాయకులు శేఖర్ రెడ్డి, యుగందర్, తాడూరి రామకోటి, ఒర్సు వెంకన్న, సర్పంచ్ నున్న యాదగిరి, దుబ్బాక యల్లం రాజు, గడ్డం వెంకన్న పాల్గొన్నారు.

## ముత్యంరాజు గురుస్వామికి గౌరవ డాక్టరేట్



**ప్రజాపక్షం/సూర్యాపేట కలెక్టరేట్ :** సూర్యాపేట జిల్లా కేంద్రానికి చెందిన అధ్యాత్మిక, సామాజిక సేవకులు, ఉద్యానవన విస్తరణ అధికారి రంగు ముత్యంరాజు గురుస్వామి ఆసియా అంతర్జాతీయ సాంస్కృతిక అకాడమీ (ఆసియా అంతర్జాతీయ సాంస్కృతిక పరిశోధన విశ్వవిద్యాలయం) యాజమాన్యం ద్వారా గౌరవ డాక్టరేట్‌కు ఎంపికైనారు. ఉద్యానవనం, దైవత్వం, ఆధ్యాత్మికత, సామాజిక సేవలకు గాను ఆయనకు గౌరవ డాక్టరేట్ పురస్కారాన్ని ప్రధానం చేయనున్నారు. ఈనెల 27న తమిళనాడు రాష్ట్రం హోసూర్‌లో జరిగే కార్యక్రమంలో ఆయనకు డాక్టరేట్‌ను ఇవ్వనున్నారు. ఆయన నల్లగొండ జిల్లా శాలిగౌరారం మండలం ఊట్కూరు గ్రామంలో రైతు కుటుంబానికి చెందిన రంగు సత్తయ్య గౌడ్ బుచ్చమ్మ దంపతులకు మొదటి సంతానంగా 1977 మే 9న జన్మించారు. అతను చిన్నతనం నుండే ఆధ్యాత్మిక, సామాజిక సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్నారు. 1994 సంవత్సరంలోనే నవోదయ యువజన సంఘం స్థాపించి మిత్రులతో కలిసి పలు సేవా కార్యక్రమాలు నిర్వహించారు. భారత జాతీయ విద్యార్థి సంఘంలో పనిచేశారు. తనను గౌరవ డాక్టరేట్ పురస్కారంనకు ఎంపిక చేసిన ఆసియా అంతర్జాతీయ సాంస్కృతిక అకాడమీ యాజమాన్యంకు కృతజ్ఞతలు తెలిపారు.

## ప్రైవేటు పాఠశాలలలో పుస్తకాల అమ్మకం నిషేధించండి



**ప్రజాపక్షం/ మిర్యాలగూడ:** పట్టణంలో ప్రభుత్వ నిబంధనలకు విరుద్ధంగా ప్రైవేటు పాఠశాలలలో పుస్తకాలు, యూనిఫామ్స్ బహిరంగంగా అమ్ముకోవడాన్ని తీవ్రంగా వ్యతిరేకిస్తున్నామని బీసీ యువజన సంఘం రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ తిరుమలగిరి అశోక్ ఆందోళన వ్యక్తం చేశారు. ఆదివారం ఆయన స్తానికంగా మాట్లాడుతూ ప్రైవేటు పాఠశాలలలో అధిక ఫీజులు వసూలు చేయడమే కాకుండా, పాఠ్యపుస్తకాలు, యూనిఫామ్స్ తమ పాఠశాలల్లోనే తీసుకోవాలని విద్యార్థుల తల్లిదండ్రులను ఒత్తిడి చేయడం చట్టరీత్యా నేరమని పేర్కొన్నారు. కొన్ని ప్రైవేట్ పాఠశాలలు బుక్ స్టాల్ ను అడ్డాగా చేసుకొని వ్యాపారం కొనసాగిస్తున్నాయని అన్నారు. ప్రభుత్వ నిబంధనలు ఏమాత్రం పాటించకుండా వారి ఇష్టానుసారంగా పుస్తకాలు అమ్ముతూ అత్యధికంగా ఎల్‌కేజీ విద్యార్థికి పుస్తకాల పేరిట ఐదు వేల రూపాయల వరకు వసూళ్లు చేస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. బహిరంగ మార్కెట్లో వెయ్యి రూపాయలకు దొరికే పుస్తకాలను పాఠశాలలలో ఎనిమిది వేల రూపాయల వరకు అమ్ముతూ విద్యార్థుల తల్లిదండ్రుల దగ్గర నుండి పెద్ద మొత్తంలో డబ్బులు గుంజుతున్నారని తెలిపారు. ఇలాంటి అక్రమ వ్యాపారాలకు పాల్పడుతున్న వారిపై విద్యాశాఖ కఠినమైన చర్యలు తీసుకుంటేనే తల్లిదండ్రులకు న్యాయం జరుగుతుందని కోరారు. విద్యాశాఖ నిబంధనలను పాటించని పాఠశాలలను వెంటనే సీజ్ చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సిద్ధం రాజు, మునగల శైలేందర్, పట్టేటి రమేష్, లక్ష్మణ్ పాల్గొన్నారు.



## సమాజ శ్రేయస్సే ధ్యేయంగా పంచగిరివర్తన పాటిద్దాం

**ప్రజాపక్షం/నేరేడుచర్ల:** సమాజశ్రేయస్సే ద్వేయంగా పంచ పరివర్తనసూత్రాలు పాటిద్దామని తెలంగాణ ప్రాంత సహకార్యవాహ ఎర్ర నర్సింగ్ అన్నారు. నేరేడుచర్ల పట్టణంలోని శ్రీ అన్నపూర్ణ సమేత విశ్వేశ్వర ఆలయంలో రాష్ట్రీయ స్వయం సేవక్ సంఘ్ ఆధ్వర్యంలో ఆదివారం సామాజిక సదస్సు నిర్వహించారు. భారతమాత చిత్రపటానికి పూలమాలలువేసిన అనంతరం వారు మాట్లాడుతూ పంచపరివర్తన అంటే సామాజిక సమరత కుటుంబ ప్రభోధన్ పర్యావరణ పరిరక్షణ స్వదేశి పౌర విధులు అందరూ పాటిస్తూ అమలు చేసినట్లయితే సమాజంలో మార్పు తీసుకరావచ్చని తెలిపారు. ఈ కార్యక్రమంలో నల్లగొండ విభాగ సంఘచాలక్ గార్లపాటి వెంకటయ్య, పులిజాల వెంకటరమణరావు, పట్టణ కార్యవర్గ సభ్యులు గెల్లి శ్రీనివాస్, కోటేశ్వరరావు, బాల వెంకటేశ్వర్లు, దూళిపాళ ధనుంజయ నాయుడు, రాము, చందా సుధాకర్‌రెడ్డి, సపావత్ రాము, కట్ట వెంకటరెడ్డి, సుబ్రమణ్మ, బైరెడ్డి శ్రీనివాసరెడ్డి పాల్గొన్నారు.

## నిందితున్ని కఠినంగా శిక్షించాలి

**ప్రజాపక్షం/ మిర్యాలగూడ:** పట్టణంలోని కలాల్‌వాడలో ఈనెల 5న ముగ్గురి సజీవ దహనానికి కారణమైన నిందితుడు కాళహస్తి శిరీష్ కుమార్‌ను కఠినంగా శిక్షించాలని బంజారా ఉద్యోగుల సంఘం తెలంగాణా రాష్ట్ర కన్వీనర్ మాలోతు దశరథ్ నాయక్ కోరారు. ఆదివారం మిర్యాలగూడలో విలేకరులతో మాట్లాడుతూ భార్యపై కోపంగా పిల్లల అమ్మమ్మ వనం చంద్రమ్మ, పిల్లలు నక్క లక్ష్మణ్, నక్క ప్రణతిలను పెట్రోలు పోసి తగలబెట్టడం సహించరానిదని చెప్పారు. పిల్లలు పెరిగాక ప్రేమ పేరుతో తల్లిని వివాహం చేసుకొని అమ్మమ్మ, పిల్లలను దహనం చేయడం సమాజంలో అందరినీ కలిచివేసిందన్నారు. ఇటువంటి నిందితులను ఫాస్ట్‌ట్రాక్ కోర్టుల ద్వారా వెంటనే విచారణ జరిపించి శిక్షించాలని డిమాండ్ చేశారు. ఇలాంటి నిందితులను బెయిలు రాకుండా న్యాయవాదులు ప్రయత్నం చేయాలని వెంటనే శిక్షా పడేలా చూడాలని కోరారు.

## దాతల దాతృత్వం వెలకట్టలేనిది



**ప్రజాపక్షం/ మిర్యాలగూడ:** అనాధ పిల్లల విద్యాభివృద్ధికి దాతలు అందిస్తున్న సహకారం వెలకట్టలేనిదని విశ్వాస పరిచర్య ప్రార్థన మందిరం వ్యవస్థాపకులు, సామాజిక వేత ధీరావత్ హన్యానాయక్ అన్నారు. ఎస్‌బీఐ యూనియన్ నాయకులు తారకనాథ్ వర్ధంతిని పురస్కరించుకొని ఆదివారం ఫెయిత్ బంజారా ఆశ్రమ చిన్నారులకు ఎస్బిఐ హైదరాబాద్ బ్రాంచ్ యూనియన్ నాయకులు, ఉద్యోగులు బియ్యం, నిత్యవసర సరుకులు, పుస్తకాలు, స్టేషనరీ అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సమాజంలోని అనాధలు, పేదలకు దాతలు ముందుకు వచ్చి తమ దాతృత్వాన్ని చాటుకోవాలని పిలుపునిచ్చారు. ఉద్యోగులు జీవన్‌కుమార్, ప్రసాదరావు, వరప్రసాద్, నరేష్, హర్ష, రాజేష్, సాయికుమార్ పాల్గొన్నారు.

## వైభవంగా గంగమ్మ జాతర



**ప్రజాపక్షం/నడిగూడెం:** మండల కేంద్రంలోని యాదవ్ కుల పెద్దలు, యూత్ కమిటి సభ్యుల ఆధ్వర్యంలో గంగమ్మ జాతరను అంగరంగ వైభవంగా గంగమ్మ జాతరను పురస్కరించుకుని భక్తులు పెద్ద సంఖ్యలో తరలివచ్చి మొక్కులు చెల్లించుకున్నారు. ఆదివారం వేకువ జామునే అర్చకులు అమ్మవారికి విశేష అభిషేకాలు నిర్వహించారు. యాదవ కులస్తులు వేలాదిగా వచ్చి ఉదయం నుంచి రాత్రి వరకు పాలుపొంగల్లు, అంబలి నైవేద్యాలను అమ్మవారికి సమర్పించారు. భక్తులు పసుపు, కుంకుమలతో కూడిన సారెను సమర్పించి మొక్కులు చెల్లించారు. ఈ కార్యక్రమంలో యాదవ్ కులస్తులు, యూత్ కమిటి సభ్యులు, భక్తులు పాల్గొన్నారు.

## 23న రాష్ట్ర వ్యాప్తంగా పాఠశాలలు బంద్

**ప్రజాపక్షం/దేవరకొండ;** ఏబివిపి ఆధ్వర్యంలో ఈనెల 23న రాష్ట్ర వ్యాప్తంగా పాఠశాలల బంద్ నిర్వహిస్తున్నట్లు ఏబివిపి తెలంగాణ రాష్ట్ర హాస్టల్స్ కో కన్వీనర్ యలమల గోపిచంద్ తెలిపారు. ఇంటిగ్రేటేడ్ పాఠశాలల పేరుతో ప్రభుత్వ పాఠశాలల ఎత్తివేతకు కుట్ర చేస్తూ ప్రైవేట్, కార్పొరేట్ పాఠశాలల ఆర్థిక దోపిడికి కొమ్ముకాస్తున్న ప్రభుత్వ తీరుకు నిరసనగా 23న రాష్ట్ర వ్యాప్త పాఠశాలల బంద్‌కు రాష్ట్ర శాఖ పిలుపునిచ్చిందని ఆయన అన్నారు. అందుకు సంబంధించిన కరపత్రాలను విడుదల చేశారు. ఈకార్యక్రమంలో నగర సంయుక్త కార్యదర్శి గుండాల శివరామకృష్ణ, హేమ సుందర్, బబ్లు, రాకేష్ తదితరులు పాల్గొన్నారు.

## యూరియా యాప్‌ను సద్వినియోగం చేసుకోవాలి

**ప్రజాపక్షం/నార్కట్‌పల్లి :** రైతులకు యూరియా ఎరువులు సులభంగా,పారదర్శకంగా అందుబాటులో ఉండేలా ప్రభుత్వం ప్రవేశపెట్టిన ఫర్టిలైజర్ బుకింగ్ యాప్‌ను రైతులు సద్వినియోగం చేసుకోవాలని మండల వ్యవసాయ అధికారి (ఎంఏవో) గౌతం కె. సూచించారు.బ్యాగులు అందుబాటులో ఉన్నాయని తెలిపారు. శనివారం ఒక్కరోజే 34,078 మంది రైతులు యాప్ ద్వారా 1,11,854 బ్యాగుల యూరియాను బుక్ చేసుకున్నారని, ప్రస్తుతం జిల్లాలో 6,80,146 బ్యాగుల యూరియా నిల్వలు ఉన్నాయని వెల్లడించారు.ఎకరం లోపు భూమి ఉన్న రైతులకు అవసరమైన యూరియాను ఒకేసారి అందజేస్తుండగా, 1 నుంచి 3 ఎకరాల రైతులకు 5050 శాతం,3 నుంచి 5 ఎకరాల రైతులకు 403030 శాతం, 5 ఎకరాలకు పైబడిన రైతులకు 40202020 శాతం చొప్పున విడతల వారీగా కేటాయిస్తున్నట్లు వివరించారు.

## డ్రగ్స్ రహిత సమాజం కోసం కృషి చేయాలి



**ప్రజాపక్షం/నడిగూడెం:** డ్రగ్స్ రహిత సమాజ నిర్మాణ ఏర్పాటులో ప్రజలందరూ భాగస్వాములు కావాలని నడిగూడెం సర్పంచ్ దున్న శ్రీనివాస్ కోరారు. ఆదివారం మండల కేంద్రంలో ఐసిడిఎస్ ఆధ్వర్యంలో డ్రగ్స్ నిర్మూలన కోసం పనిచేస్తామని ప్రజలతో ప్రతిజ్ఞ చేయించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గంజాయి, మత్తు పదార్థాలను గ్రామాల్లోకి రానీయకుండా ప్రజలు సహకరించాలని, మత్తు పదార్థాల విషయంతో తమకు తెలిపిన, పోలీస్ వారికి సమాచారం ఇచ్చిన వారి పేర్లను గొప్యంగా ఉంచుతామని అన్నారు. ఈ కార్యక్రమంలో అంగన్‌వాడీ టీచర్లు, గ్రామ పెద్దలు పాల్గొన్నారు.

## మోతిలాల్ భరోసా

**ప్రజాపక్షం/పాలకవీడు:** మండల పరిధిలోని బొత్తలపాలెం గ్రామానికి చెందిన వలపట్ల గురవయ్య అలియాస్ దాసు కుటుంబానికి జిల్లా కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి, పాలకవీడు మాజీ జడ్పిటిసి మాలోతు మోతిలాల్ నాయక్ ఆదివారం పదివేల రూపాయల ఆర్థికసాయం అందజేశారు. ఈ సందర్భంగా మోతిలాల్ నాయక్ మాట్లాడుతూ నికార్సైన కార్యకర్తగా పనిచేస్తున్న గురవయ్య ఇటీవల గుండెపోటుతో మృతి చెందడం బాధాకరమన్నారు. ఈ విషయంపై మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డికు వివరించి మరింత సహకారం అందిచేలా కృషి చేస్తానన్నారు. ఈ కార్యక్రమంలో సర్పంచులు అందె సంధ్యరాణి రాజు, కవిత కిరణ్‌నాయక్, సురేష్, లక్ష్మి సైదా, సైదిరెడ్డి, అంజి, సైబాల్, మట్టయ్య పాల్గొన్నారు.

## పలు అభివృద్ధి పనులకు ఎమ్మెల్యే శంకుస్థాపన



**ప్రజాపక్షం/అనంతగిరి:** మండలంలోని పలు అభివృద్ధి పనులను కోదాడ ఎమ్మెల్యే పద్మావతిరెడ్డి ప్రారంభించారు. ఆదివారం మండల పరిధిలోని పాలవరం గ్రామంలో ఎన్‌ఆర్‌ఈజీఎస్ నిధులు 20 లక్షల రూపాయలకు నిర్మించిన గ్రామ పంచాయతీ భవనం, 12 లక్షల రూపాయలతో నిర్మించిన అంగన్‌వాడీ నూతన భవనాలను, శాంతినగర్‌లో టిజిఎంఎస్ ఐడిసి నిధుల నుండి 20 లక్షల రూపాయలతో పల్లెదవాఖన నూతన భవనంను, బొజ్జగూడెంతండాలో ఎన్‌ఆర్‌ఈజిఎస్ నిధులు నుండి 12 లక్షల రూపాయలతో అంగన్‌వాడీ నూతన భవనం, కొత్తగూడెం గ్రామంలో ఎన్‌ఆర్‌ఈజిఎస్ నిధులు 20 లక్షల రూపాయలతో గ్రామ పంచాయతీ నూతన భవనం, అనంతగిరిలో ఎన్‌ఆర్‌ఈజిఎస్ 12లక్షలతో నిర్మించిన అంగన్‌వాడీ నూతన భవనాలను ఆమె ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం హాయంలోనే రాష్ట్రం అన్ని రంగాల్లో అభివృద్ధి చెందుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు ముస్కు శ్రీనివాసరెడ్డి, బాబునాయక్, బుర్ర పుల్లారెడ్డి, దేగ కొండయ్య, చుండూరు వెంకటేశ్వర్లు, కొండపల్లి వాసు, నర్సింహారెడ్డి, రఘు, సర్పంచులు, గ్రామశాఖ అధ్యక్షులు, కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

## గ్రామీణ ప్రాంత క్రీడాకారులు ఉన్నత స్థాయికి ఎదగాలి



**ప్రజాపక్షం/ మిర్యాలగూడ:** గ్రామీణ ప్రాంతాల నుంచి కూడా ఎంతో మంది ప్రతిభావంతులైన క్రీడాకారులు తమ నైపుణ్యంతో వెలుగులోకి రావాలని, యువత క్రీడల్లో రాణిస్తూ ఉన్నత స్థాయికి చేరుకోవాలని బీఆర్‌ఎస్ రాష్ట్ర నాయకులు నల్లమోతు సిద్ధార్థ సూచించారు. ఆదివారం తుంగపాడు గ్రామంలో నిర్వహించిన జిల్లా స్థాయి క్రికెట్ టోర్నమెంట్ ముగింపు వేడుకల్లో ఆయన పాల్గొని మాట్లాడారు. ఈ పోటీల్లో ద్వితీయ స్థానంలో నిలిచిన తుంగపాడు క్రీడాకారులకు, ఎస్వీ మోటార్స్ కోమకి ఈవీ హబ్ తుమ్మల ఫణి కుమార్ స్పాన్సర్ చేసిన రూ.15వేల బహుమతిని, ట్రోఫీని క్రీడాకారుల జట్టుకు అందజేశారు. ఈ కార్యక్రమంలో తుమ్మల ఫణి కుమార్, గోవర్ధన్, లక్ష్మయ్య, శ్రీను, ఎర్రబోలు శ్రీనివాస్ రెడ్డి, అనంతరెడ్డి, కంచుగంట్ల లింగయ్య, ఎం శ్రీను, వల్లపట్ల వినోదు, రామావత్ వినోద్ నాయక్, సైదులు, నిర్వాహకులు, గ్రామ పెద్దలు, క్రీడాకారులు, యువకులు, అభిమానులు పాల్గొన్నారు.

## వివాదాల మధ్య టిఆర్‌ఎస్ జెండా ఆవిష్కరణ



**ప్రజాపక్షం/నందికొండ:** మున్సిపాలిటీ పరిధిలోని సాగర్ పైలాన్ కాలనీ క్రాస్ రోడ్డు వద్ద ఇటీవల నిర్మించిన తెలంగాణ రక్షణ సేన(టిఆర్‌ఎస్) జెండా గద్దెను మున్సిపల్ అధికారులు కూల్చివేయడాన్ని నిరసిస్తూ గతంలో టీఆర్‌ఎస్ నాయకులు ఆందోళనలు చేపట్టిన విషయం తెలిసిందే.ఈ నేపథ్యంలో ఆదివారం పైలాన్ కాలనీ పిల్లర్ వద్ద తెలంగాణ రక్షణ సేన జెండాను ఘనంగా ఆవిష్కరించారు.ఈ కార్యక్రమంలో తెలంగాణ రక్షణ సేన నాగార్జునసాగర్ ఇంచార్జి బాణావత్ బాలు నాయక్ పాల్గొని జెండా ఎగురవేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పార్టీ జెండా గద్దెను కూల్చివేయడం ప్రజాస్వామ్య స్ఫూర్తికి విరుద్ధమని పేర్కొన్నారు. పార్టీ కార్యకర్తలు ధైర్యంగా ఉండాలని, తెలంగాణ రక్షణ సేన ఆశయాల సాధన కోసం మరింత చురుకుగా పనిచేయాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో దేవరకొండ ఇన్‌చార్జి శివ నాయక్,మహిళా అధ్యక్షురాలు ఉమాదేవి, తిరుమలగిరి సాగర్ మండల అధ్యక్షుడు సోమయ్య,ఉపాధ్యక్షుడు హనుమంతు,రంగుండ్ల అధ్యక్షుడు హాథీరాం నాయక్,బాణావత్ హరి నాయక్, పునీబాయి,శంకర్ నాయక్, రమేష్ నాయక్ తదితరులు పాల్గొన్నారు.

## అత్యాధునిక శాస్త్ర చికిత్సలకు నిలయంగా యశోద




**ప్రజాపక్షం/హుజూర్‌నగర్:** అత్యాధునిక శాస్త్ర చికిత్సలను చేయడంలో అగ్రగామిగా నిలుస్తూ సూపర్ స్పెషాలిటి వైద్యానికి కేంద్ర బింధువుగా హైద్రాబాద్ మలకపేటలోని యశోధ సూపర్ స్పెషాలిటి హాస్పటల్ కేరాఫ్గా నిలిచిందన్నారు. ఆదివారం యశోధ సూపర్ స్పెషాలిటి హాస్పిటల్ వైద్యులు హుజూర్‌నగర్ లోని శ్రీ సాయిబాబా కళ్యాణ మండపంలో విలేకరుల సమావేశం ఏర్పాటు చేశారు. ఈసందర్భంగా డాక్టర్ కృష్ణ సుబ్రమణ్యం, సీనియర్ కన్సల్టెంట్ ఆర్థోపెడిక్ సర్జన్ డాక్టర్ నరేష్ ఎలేశ్వరంలు మాట్లాడుతూ మలకపేట యశోధ సూపర్ స్పెషాలిటి ఆసుపత్రిలో అత్యాధునిక శస్త్రచికత్సతో ఫెమర్ మెడ ఎముక విరిగిన రోగికి కొత్త జీవితం ప్రసాదించినట్లు తెలిపారు. హిప్ జాయింట్‌కు అనుసంధానంగా ఉండే ఫెమర్ మెడ ఎముక విరగడం అత్యంత తీవ్రమైన ఆర్థోపెడిక్ గాయాల్లో ఒకటని, ముఖ్యంగా మద్య వయసు, వృద్ధ్యాప్య దశలో ఉన్న రోగుల్లో ఈ గాయం తీవ్రమైన నొప్పి నడవలేని పరిస్థితి, దీర్ఘకాలిక అంగవైకల్యానికి దారితీసే ప్రమాదం ఉంటుందని, సమయానికి చికిత్స అందించకపోతే మంచానికే పరిమితమవడం, కండరాల బలహీనత, రక్తం గడ్డకట్టడం, ఇన్ఫెక్షన్లువంటి ప్రాణాపాయ సమస్యలు తలెత్తే అవకాశం ఉంటుందని తెలిపారు. ఇలాంటి క్లిష్ట పరిస్థితుల్లో అత్యాధునిక మాడ్యులర్ బైపోలార్ హిమియోర్థోప్లాస్టి ద్వారా రోగికి మళ్లి నడిచే సామర్థ్యాన్ని కల్పించవచ్చని వైద్యులు తెలిపారు.



## నకిలీ విత్తనాలతో జర పైలం రైతన్న

**ప్రజాపక్షం/మోతె :** నకిలీ విత్తనాలతో జరపైలం రైతన్న. తొలకరి చినుకుతో దుక్కులు దున్నీ వచ్చిపోయే వానలకు ముందుగా విత్తనాలు పెట్టి పైరు పెరుగుతున్నప్పుడు రైతు తనకు తాను మనస్సులో పరవశించిపోతాడు. కాని అమాయక రైతులను నకిలీ విత్తనాలతో బురిడి కొట్టించే ముఠాలు ప్రతి ఊరికి చేరాయి. గ్రామాలలో పేరు గాయించిన పెద్ద రైతును కమీషన్ పేరుతో వలవేసి అమాయక రైతులకు పంట దిగుబడి బాగా వస్తుందని తక్కువ పెట్టుబడితో ఎక్కవ లాభాలు వస్తున్నాయని నమ్మబలికి నకిలీ విత్తనాలు అంటగడుతున్నారు. వ్యవసాయ అధికారులు కాసులకు కక్కుర్తి పడి నకిలీ వ్యాపారులతో చేతులు కలిసి నాకేం తెలియదన్నట్లు మిన్నకుండా ఉండటంతో జరగవల్సిన నష్టం జరిగిపోయి తీరా పంటలు చేతికి వచ్చే నాటికి రైతులు ఆందోళన చెందిన లబోదిబోమంటూ అధికారులకు ఫిర్యాదు చేయడం పరిపాటుగా మారిపోతున్నది. పంటలు వేసిన రైతులకు మొలసిన మొక్కలు కలుపు మొక్కలా పంట మొక్కలను వేరు వేరుగా గుర్తించిన రైతుకు నకిలీ గాళ్లను గుర్తించలేక నిత్యం నష్టాలకు కష్టాలకు బలవుతున్నాడు రైతన్న. నకిలీ విత్తనాల బెడద నుండి కాపాడాలని వ్యవసాయ అధికారులను రైతులు వేడుకుంటున్నారు.

## ఈదురు గాలులకు ఇళ్లు ధ్వంసం





**ప్రజాపక్షం/పెన్‌పహాడ్ :** మండలంలోని దుబ్బతండ గ్రామంలో శనివారం వీచిన ఈదురు గాలులు తీవ్ర నష్టాన్ని మిగిల్చాయి. గాలుల దాటికి గ్రామంలోని సుమారు పది ఇళ్ళు పూర్తిగా, పాక్షికంగా ధ్వంసమయ్యాయి. ఇళ్లపై ఉన్న కప్పులు, రేకులు కొట్టుకుపోవడంతో బాధితులు నిరాశ్రయులయ్యారు. ఆదివారం బాధితులు మీడియా ద్వారా తమకు జరిగిన నష్టాన్ని, ఎదుర్కొంటున్న ఇబ్బందులను వివరించారు. ప్రకృతి వైపరీత్యం వల్ల తాము నిలువ నీడ లేక రోడ్డున పడ్డామని ఆవేదన వ్యక్తం చేశారు. బాధితుల్లో భూక్యా పావని ప్రవీణ్, భూక్య శారదా సైదా, నునావత్ మమతా దేవా, నునావత్ హుస్సేన్ పార్వతి, జాటోత్ రవి కుమార్ సుజాత ఉన్నారు. ప్రభుత్వం తక్షణమే స్పందించి తమను ఆర్థికంగా ఆదుకోవాలని, అలాగే తమకు ఇందిరమ్మ ఇండ్లను కేటాయించి శాశ్వత నివాస వసతి కల్పించాలని వారు డిమాండ్ చేశారు. అధికారులు వెంటనే క్షేత్రస్థాయిలో నష్టాన్ని పరిశీలించి న్యాయం చేయాలని బాధితులు వేడుకుంటున్నారు.

## వాసవి కన్యకా పరమేశ్వరి ప్రథమ పుష్కర వార్షికోత్సవం



**ప్రజాపక్షం/మర్రిగూడ :** మండల కేంద్రంలో శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి దేవాలయంలో 12వ ప్రథమ పుష్కర వార్షికోత్సవ వేడుకలు శనివారం ఘనంగా జరిగాయి.శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి ఆలయాన్ని సర్వాంగ సుందరంగా ముస్తాబు చేశారు. ఎనిమిది మంది పూజారులు వేదమంత్రాలతో సుప్రభాతం, గణపతి పూజ, కలశ స్థాపన నిర్వహించారు. సన్నాయి ధ్వనులతో కలశాల ఊరేగింపు,అమ్మవారి మూలవిరాట్‌లకు, రాజగోపురాలకు కలశ జలాభిషేకం చేశారు. ఆలయ కమిటీ చైర్మన్ ఆర్థం దామోదర్ గుప్త మాట్లాడుతూ ఆలయ నిర్మాణం జరిగి 12 సంవత్సరాలు పూర్తి చేసుకున్న సందర్భంగా ప్రథమ పుష్కర వార్షికోత్సవ వేడుకలు నిర్వహించామన్నారు. వివిధ గ్రామాల ఆర్యవైశ్య కుటుంబ సభ్యులు అమ్మవారిని దర్శించుకుని తీర్థప్రసాదాలు స్వీకరించారు.అన్నప్రసాద వితరణ కార్యక్రమంలో అందరూ పాల్గొని అమ్మవారి ఆశీస్సులు తీసుకున్నారు. ప్రథమ వార్షికోత్సవ వేడుకలు దిగ్విజయంగా పూర్తయ్యాయి.ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.



## మండల ఎంఆర్పిఎస్ అధ్యక్షులుగా వెంకటేశ్వర్లు

ప్రజాపక్షం/బీబీనగర్ : రిజర్వేషన్ పోరాట సమితి మండల సమావేశం ఆదివారం మండల కేంద్రంలో జిల్లా అధ్యక్షులు దుబ్బ రామకృష్ణ, రాష్ట్ర సహాయ కార్యదర్శి ఇటికాల దేవేందర్ ఆధ్వర్యంలో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జరిగిన సమావేశంలో మండల నూతన కమిటీ ఎన్నిక నిర్వహించారు. మండల అధ్యక్షులుగా పొట్ట వెంకటేశ్వర్లు, ప్రధాన కార్యదర్శిగా మంద మహేష్‌ను నియమించారు. ఈ సందర్భంగా దుబ్బ రామకృష్ణ మాట్లాడుతూ ఏబిసిడి వర్గీకరణ సాధన కోసం పద్మశ్రీ మందకృష్ణ మాదిగ నాయకత్వంలో సుదీర్ఘ పోరాటం చేసి రిజర్వేషన్ ఫలాలను పొందేందుకు హక్కు కల్పించిన మహనేత మందకృష్ణ మాదిగని తెలిపారు. ఈ సమావేశంలో ఎమ్మార్పీఎస్ మండల మాజీ అధ్యక్షులు మద్దూర్ నర్సింగరావు, మద్దూర్ జంగయ్య, గోల్కొండ మహేష్ బాబు, పెరుమాళ్ళ వంశీ పుట్ట విజయకుమార్, పొట్ట మహేష్ పాల్గొన్నారు.

## రెగ్యులరైజ్ చేయాలి

ప్రజాపక్షం/నకిరేకల్ : ఆరోగ్యశాఖలో పనిచేస్తున్న కాంట్రాక్టు ఏఎన్ఎం లను రెగ్యులరైజ్ చేయాలని సిఐటియు జిల్లా కార్యదర్శి ఎండి సలీం,జిల్లా ఉపాధ్యక్షులు లకపాక రాజు, మెడికల్ ఎంప్లాయిస్ యూనియన్ జిల్లా కార్యదర్శి వలదాసు భూలక్ష్మి డిమాండ్ చేశారు.ఆదివారం పట్టణంలో మెడికల్ అండ్ హెల్త్ ఎంప్లాయిస్ యూనియన్ జిల్లా కమిటీ సమావేశం భాస్కర్ అధ్యక్షతన జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడారు. కాంట్రాక్టు ఉద్యోగులకు ఉద్యోగ భద్రత, ఆరోగ్య భద్రత కల్పించాలన్నారు. సెకండ్, థర్డ్ ఏఎన్ఎంలకు పని భారం తగ్గించి రిటైర్మెంట్ బెనిఫిట్స్ ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో నర్సింగ్ యూనియన్ సువర్ణ లత, కుర్రి పద్మ, మాధురి, సునీత, రేణుక, అనిత, లత, సత్తమ్మ, విజయ, దుర్గ పాల్గొన్నారు.

## ప్రీ-ప్రైమరీ టీచర్లు, ఆయాల పోస్టులకు దరఖాస్తులు

ప్రజాపక్షం/నకిరేకల్ : 202627 విద్యా సంవత్సరానికి నకిరేకల్ మండలంలోని నాలుగు ప్రభుత్వ పాఠశాలల్లో ప్రీప్రైమరీ తరగతులు మంజూరైనట్లు మండల విద్యాశాఖ అధికారి మేక నాగయ్య తెలిపారు.సమగ్ర శిక్ష ఆధ్వర్యంలో తాత్కాలిక ప్రాతిపదికన టీచర్లు,ఆయాల నియామకాలు చేపట్టనున్నట్లు వెల్లడించారు.తాటికల్లు,గోరింకలపల్లి,పాలెం,వల్లభాపురం, చందుపట్ల ఎంపీపీఎస్ పాఠశాలల్లో ఒక్కో టీచర్, ఒక్కో ఆయా పోస్టును భర్తీ చేయనున్నట్లు తెలిపారు. గతంలో కందిమల్ల వారిగూడెంలో మంజూరైన ప్రీప్రైమరీ తరగతులను విద్యార్థుల లేమి కారణంగా అదే గ్రామపంచాయతీ పరిధిలోని చందుపట్ల పాఠశాలకు మార్చినట్లు పేర్కొన్నారు.అక్కడ పనిచేసిన టీచర్ రాజీనామా చేయడంతో ఆ పోస్టుకు కూడా దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు తెలిపారు.టీచర్లకు నెలకు రూ.8 వేల పారితోషికం,ఆయాలకు రూ.6 వేల పారితోషికం చెల్లించనున్నట్లు, నియామకాల కాలపరిమితి 10 నెలలు ఉంటుందని వివరించారు.అర్హులైన అభ్యర్థులు ఈ నెల 22 నుంచి 26వ తేదీ వరకు ఉదయం 10 గంటల నుంచి సాయంత్రం 4 గంటల మధ్య మండల విద్యాధికారి కార్యాలయంలో దరఖాస్తులు సమర్పించాలని ఆయన కోరారు.

## ఫీజు నియంత్రణకు చట్టం తీసుకురావాలి

ప్రజాపక్షం/సూర్యాపేట టౌన్ : ఫీజు నియంత్రణకు చట్టం తీసుకురావాలని ప్రొఫెసర్ కె. లక్ష్మి నారాయణ డిమాండ్ చేశారు. విద్యాసంస్థల ఫీజుల దోపిడి అడ్డుకోవడానికి ఫీజు నియంత్రణ చట్టం తీసుకురావాలనే అంశంపై ఆదివారం సూర్యాపేట జడ్‌పి హైస్కూల్‌లో ప్రోగ్రెసివ్ స్టూడెంట్స్ యూనియన్ (పి.ఎస్.యు) ఉమ్మడి నల్లగొండ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో పిఎస్‌యు రాష్ట్ర అధ్యక్షులు ఆవుల నాగరాజు అధ్యక్షతన రౌండ్ టేబుల్ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలల్లో మౌళిక సదుపాయాలు, నాణ్యమైన విద్యను కల్పించడంలో ప్రభుత్వం విఫలమైందని విమర్శించారు. ఆ నెపాన్ని ప్రభుత్వ ఉపాధ్యాయుల మీద నెట్టి వేస్తున్నారన్నారు. ముఖ్యమంత్రి 27వేల పాఠశాలలను 4వేలకు తగ్గించాలని ప్రకటించడం ఖండించదగ్గ విషయం అన్నారు.




ప్రభుత్వ విధానాల మూలంగానే ప్రజలు వారి పిల్లలను ప్రైవేటు, కార్పోరేట్ పాఠశాలల్లో చేర్పిస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. అసిస్టెంట్ ప్రొఫెసర్ జానకిరెడ్డి, లింగంపల్లి భద్రయ్య, సూర్యాపేట సామాజిక అధ్యయన వేదిక కన్వీనర్ రమణాచారి, వివిధ సంఘాల నాయకులు రేపాక లింగయ్య, రాచూరి ప్రతాప్, తల్లమల్ల హస్సేన్, యోగానంద, షేక్ ఉమర్ పాల్గొన్నారు.

## హామీల అమలులో ప్రభుత్వం విఫలం



ప్రజాపక్షం/హాలియా: ఇచ్చిన హామీలను నెరవేర్చడంలో కాంగ్రెస్ ప్రభుత్వం పూర్తిగా విఫలమైందని సాగర్ మాజీ ఎమ్మెల్యే నోముల భగత్ అన్నారు. ప్రొఫెసర్ జయశంకర్ వర్ధంతిని హాలియాలోని ఆయన నివాసం వద్ద జయశంకర్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా నోముల భగత్ మాట్లాడుతూ అధికారంలోకి వచ్చేందుకు అమలు కానీ హామీలు ఇచ్చి అధికారంలోకి వచ్చిన తర్వాత కాంగ్రెస్ ప్రభుత్వం వాటిని విస్మరించిందని విమర్శించారు. అన్ని రంగాలలో ప్రజలకు అన్యాయం చేసిన ఈ ప్రభుత్వం తగిన మూల్యం చెల్లించుకునే రోజు దగ్గర్లోనే ఉందని చెప్పారు. కాంగ్రెస్ రెండేళ్ల పాలనలో తెలంగాణ రాష్ట్రం మరో 10 ఏళ్ల వెనకబాటుకు గురవుతుందని విమర్శించారు. నాణ్యమైన విద్యుత్తు, సాగునీరు,తాగునీరు,సీజన్ కు అనుగుణంగా రైతులకు విత్తనాలు, ఎరువులు సరఫరా చేయడంలో ఈ ప్రభుత్వం పూర్తిగా విఫలమైందని ఆరోపించారు. తెలంగాణ రైతులు తిరిగి కేసీఆర్ని అధికారంలోకి తీసుకువచ్చేందుకు సిద్ధంగా ఉన్నారని చెప్పారు. రానున్న రోజుల్లో కాంగ్రెస్ వైఫల్యాలను ఎండగడుతూ పెద్ద ఎత్తున కార్యక్రమాలు నిర్వహిస్తామని హెచ్చరించారు.ఈ సమావేశంలో పార్టీ అధ్యక్షుడు కూరాకుల వెంకటేశ్వర్లు, ఎడవల్లి మహేందర్ రెడ్డి,వర్ర వెంకట రెడ్డి, నల్గొండ సుధాకర్, వడ్డే సతీష్ రెడ్డి,సురభి రాంబాబు, చేగొండి కృష్ణ, శ్రీనివాస్ పాల్గొన్నారు.

## రైతులకు యూరియా ఇవ్వలేని చేతగాని ప్రభుత్వం

ప్రజాపక్షం/దేవరకొండ; కాంగ్రెస్ ప్రభుత్వం రైతు భరోసాను సక్రమంగా అమలు చేయడం లేదని, వ్యవసాయానికి అవసరమైన విద్యుత్‌ను కూడా సరిగా సరఫరా చేయడం లేదని ఇప్పుడు యూరియా విషయంలో కూడా రైతులకు తీవ్ర ఇబ్బందులకు గురిచేస్తోందని దేవరకొండ మాజీ ఎంఎల్‌ఏ రమావత్ రవీంద్రకుమార్ మండిపడ్డారు. ఆదివారం పట్టణంలోని పార్టీ కార్యాలయంలో ఆయన మాట్లాడుతూ రైతులకు రెండు బస్తాల యూరియానే ఇస్తామని, అది యాప్ ద్వారా మాత్రమే అందిస్తామని కొత్త ఆంక్షలు విధించడం పై ఆయన తీవ్రంగా ధ్వజమెత్తారు. గత బిఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో యూరియా సరఫరాలో రవాణా సమస్యలు తలెత్తినప్పుడు అప్పటి ముఖ్యమంత్రి కేసీఆర్ స్వయంగా సంబంధిత జీఎంలతో మాట్లాడి సమస్యలను పరిష్కరించేవారని ఆయన గుర్తు చేశారు. ఆనాడు వ్యవసాయశాఖ మంత్రి, అధికారులు క్షేత్రస్థాయికి వెళ్ళి ఇబ్బందులు కలగకుండా చూసేవారని, బిఆర్ఎస్ పాలించిన తొమ్మిదిన్నరేళ్ల కాలంలో ఒక్క సీజన్‌లో కూడా యూరియా కోసం గానీ, ఇతర ఎరువుల కోసం గానీ రైతులు ఇబ్బంది పడలేదని పేర్కొన్నారు. ఎరువుల కోసం పోలీస్‌స్టేషన్ల చుట్టూ తిరగాల్సిన పరిస్థితి ఎప్పుడూ రాలేదని, రైతులకు సకాలంలో ఎరువులు అందించిన ఘనత కేసీఆర్ ప్రభుత్వానిదేనని ఆయన స్పష్టం చేశారు. ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ఢిల్లీకి 75సార్లు వెళ్లారని చెబుతున్నారని, అయితే రైతుల అవసరాల కోసం కేంద్రాన్ని ఎందుకు ఒప్పించి లేకపోతున్నారని ఆయన ప్రశ్నించారు.

## ప్రీ ప్రైమరీ ఇన్‌స్ట్రక్టర్, ఆయా పోస్టుల భర్తీకి దరఖాస్తుల ఆహ్వానం

ప్రజాపక్షం/డిండి: గుండ్లపల్లి (డిండి) మండల పరిధిలోని ప్రభుత్వ పాఠశాలలో 2026/27 విదాయ సంవత్సరానికి గాను 4 పాఠశాలల్లో ప్రీ ప్రైమరీ తరగతులు ప్రారంభించుటకు పాఠశాలల్లో తాత్కాలిక పద్ధతిలో పనిచేయుటకు ఒక ప్రీ ప్రైమరీ ఇన్‌స్ట్రక్టర్ ఒక ఆయా పోస్టుల భర్తీకి అర్హులైన అభ్యర్థుల నుండి దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు మండల విద్యాధికారి పగిడిపాటి నర్సింహా ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. మండలంలోని టి.గౌరారం, కందుకూరు, ఖానాపూర్, ఎర్రారం పాఠశాలల్లో ప్రీ ప్రైమరీ ఇన్ స్ట్రక్టర్, ఆయా పోస్ట్ ఖాళీగా ఉన్నాయని ప్రీ ప్రైమరీ ఇన్ స్ట్రక్టర్ పోస్టుకు ఇంటర్మీడియట్, ఆయా పోస్టుకు 7వ తరగతి ఉత్తీర్ణత తప్పనిసరిగా ఉండాలని 18 నుండి 44 సంవత్సరాల మధ్య వయస్సు కలిగి అర్హులైన వారు అర్హత పత్రాలతో దరఖాస్తులను మండల విద్యాధికారి కార్యాలయం గుండ్లపల్లిలో జూన్ 22 నుండి 26 సాయంత్రం 4 గంటల వరకు సమర్పించాలని అర్హులైన అభ్యర్థులు ఈ అవకాశాన్ని వినియోగించుకొని నిర్ణిత గడువులోగా దరఖాస్తు చేసుకోవాలని ఎంఈవో నర్సింహా తెలిపారు.

## పట్టువస్త్రాలంకరణ

ప్రజాపక్షం/గుండాల; యాదాద్రి భువనగిరి జిల్లా గుండాల మండల మాజీ ఎంపిటిసి సూదగాని రామచంద్రగౌడ్ మనవరాళి నూతన పట్టువస్త్రాలంకరణ కార్యక్రమం ఆదివారం మండల కేంద్రంలోని హేమావతి ఫంక్షన్ హాల్ జరిగింది. ఈకార్యక్రమానికి బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు ఈరసారపు యాదగిరి గౌడ్ హాజరై చిన్నారిని ఆశీర్వదించారు. ఈకార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు దశరథగుప్త, ఉప సర్పంచ్ సాయి, నాయకులు ప్రకాష్, భాస్కర్ తదితరులు పాల్గొన్నారు.





## చిన్నారులకు ఎమ్మెల్సీ ఆశీర్వాదం

ప్రజాపక్షం/నాంపల్లి : మండలంలోని శ్రీ వెంకటేశ్వర కళ్యాణ మండపంలో ఆదివారం చిట్టెంపహాడ్ మాజీ సర్పంచ్ అబ్బన బోయిన చందు యాదవ్ సునీత, కుమార్తె కుమారుల,ఆకార్ష, నితిన్ యాదవ్ ల నూతన పట్టు వస్త్రలంకరణ మహోత్సవ కార్యక్రమంలో పాల్గొన తెలంగాణ రాష్ట్ర శాసనమండలి సభ్యులు నెల్లికంటి సత్యం చిన్నారులను ఆశీర్వదించారు వారి వెంట చాపల శ్రీనివాస్ యాదవ్ ,జనం పాట జగన్ ప్రజానాట్యమండలి జిల్లా అధ్యక్షులు, బుషిపాక యాదయ్య ఉప సర్పంచ్, వెంకటేష్ యాదవ్, పర్వతాలు యాదవ్, రాజమల్లు యాదవ్,వడ్డేపల్లి సర్పంచ్ జంపాల లక్ష్మీ సైదులు, నాంపల్లి ఉప సర్పంచ్ పానగంటి నిర్మల వెంకటయ్య గౌడ్, సిపిఐ మండల కార్యవర్గ సభ్యులు వెంకటయ్య, కాంగ్రెస్ పార్టీ వడ్డేపల్లి గ్రామ అధ్యక్షుడు వట్టికోటి లింగస్వామి ఉన్నారు.

## ప్రీ ప్రైమరీ తరగతులు మంజూరు

ప్రజాపక్షం/తిప్పర్తి : ఈ విద్యా సంవత్సరము 2026 27నకు గాను మండలానికి సంబంధించిన మూడు పాఠశాలల్లో ప్రీ ప్రైమరీ తరగతులు మంజూరు చేయడం జరిగిందని మండల విద్యాధికారి నరసింహా నాయక్ తెలిపారు.ఎంపిపి ఎస్ తిప్పర్తి ,యుపిఎస్ సర్వారం,యుపిఎస్ గోదావరి గూడెం ఇట్టి మూడు పాఠశాలలలో నూతనంగా ప్రతి పాఠశాలకు ఒక టీచర్ ఒక ఆయా పోస్టు సమగ్ర శిక్ష ద్వారా తాత్కాలిక పద్ధతిలో కాంట్రాక్ట్ బేసిక్ పద్ధతిలో టీచర్ కు నెలకు 8000 రూపాయలు చొప్పున ,ఆయాకు 6000 రూపాయలు చొప్పున వేతనం ప్రతి విద్యా సంవత్సరానికి 10 నెలలు ఇస్తూ ఉంటుందన్నారు. అదే గ్రామపంచాయతీకి చెందిన వారై ఉండాలి,దరఖాస్తు చేసుకొనుటకు సమయం తేదీ 22 జూన్ 2026 నుండి 26 జూన్ 2026 సాయంత్రం నాలుగు గంటల వరకు ఉంటుంది అర్హతలు ఆసక్తి గలవారు మండల విద్యాధికారి కార్యాలయం దరఖాస్తులు అందజేయాలన్నారు.

## గ్రామాలు సుభిక్షంగా ఉండాలి



ప్రజాపక్షం/పెన్‌పహాడ్ : గ్రామ దేవతల ఆశీస్సులతో గ్రామాలు సుఖశాంతులతో, సుభిక్షంగా ఉండాలని ఏఐసిసి సభ్యులు రాంరెడ్డి సర్వోత్తమ్ రెడ్డి అన్నారు. ఆదివారం మండలంలోని న్యూబంజారా హిల్స్ తండలో బొడ్రాయి ప్రతిష్ఠాపన (నాభిశిల) మహోత్సవానికి ఆయన హాజరై ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ప్రజల సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయమన్నారు. పేద ప్రజలకు విద్య, వైద్యం అందుబాటులో ఉండేలా ప్రభుత్వం అనేక సంక్షేమ కార్యక్రమాలను అమలు చేస్తోందని చెప్పారు.ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు తూముల భుజంగరావు, మండల పార్టీ అధ్యక్షుడు సురేష్ రావు, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## ధార్మిక ఎండోమెంట్ సెల్ జిల్లా అధ్యక్షుడిగా జంగారెడ్డి

ప్రజాపక్షం/బీబీనగర్ : యాదాద్రి భువనగిరి జిల్లా ధార్మిక ఎండోమెంట్ సెల్ జిల్లా అధ్యక్షునిగా బీబీనగర్ మండలం బ్రాహ్మణపల్లి గ్రామానికి చెందిన బిజెపి సీనియర్ నాయకులు సురకంటి జంగారెడ్డిని పార్టీ నియమించింది. ఈ సందర్భంగా ఆదివారం మండల కేంద్రంలో జరిగిన బిజెపి మండల శాఖ సమావేశంలో బిజెపి జిల్లా ప్రధాన కార్యదర్శి చందా మహేందర్ గుప్తా శాలువా కప్పి ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా చంద మహేందర్ గుప్తా మాట్లాడుతూ బిఎల్‌వోలు గ్రామాల్లో ఇంటింటికి తిరిగి చనిపోయిన వారి ఓట్లను తొలగించి అర్హులైన వారికి ఓటు హక్కు కల్పించే విధంగా సర్వే చేస్తున్న సందర్భంగా కార్యకర్తలు సహకరించి ఓటరుగా 18 సంవత్సరాల నిండిన వారిని నమోదు చేయించాలని ఆయన తెలిపారు అనంతరం మండల ఉపాధ్యక్షులుగా సురకంటి హరిప్రసాద్ రెడ్డిని నియమించారు. మండల పార్టీ అధ్యక్షులు సదానంద గౌడ్, రాష్ట్ర కౌన్సిల్ సభ్యుడు బోయపల్లి గోపాల్ రెడ్డి, సీనియర్ నాయకులు కూలర్ లక్ష్మారెడ్డి పాల్గొన్నారు.

# యోగాతో శారీరక, మానసిక ప్రశాంతత



**ప్రజాపక్షం/ మిర్యాలగూడ:** పట్టణ ప్రజల శారీరక దారుఢ్యం, మానసిక ఉల్లాసం కొరకు నిత్యం యోగా సాధన చేసే వారందరి కోసం ప్రత్యేకంగా యోగా సెంటర్లను నిర్మించేందుకు కృషి చేస్తానని ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి అన్నారు. పట్టణంలోని ఎన్ఎస్పి క్యాంపు గ్రౌండ్లో ఆదివారం ఉదయం రాష్ట్రీయ స్వయంసేవక్ సంఘ్, ఆరోగ్యభారతి సంయుక్త ఆధ్వర్యంలో నిర్వహించిన యోగ దినోత్సవంలో ఆయన పాల్గొని మాట్లాడారు. ఈ కార్యక్రమానికి చెరుపల్లి కరుణాకర్ అధ్యక్షత వహించగా మిర్యాలగూడ చైర్పర్సన్ చిలుకూరి సుధా బాలకృష్ణ, వైస్ చైర్ పర్సన్ గుడిపాటి శిరీష నవీన్, తుమ్మలపల్లి హనుమంత రెడ్డి, కోలా సైదులు ముదిరాజ్, కన్న గుండ్ల అంజయ్య పాల్గొన్నారు.



**లిటిల్ ఫ్లవర్ హైస్కూల్ ఆవరణలో:** పట్టణంలోని హౌసింగ్ బోర్డ్ కాలనీలోని లిటిల్ ఫ్లవర్ హైస్కూల్ ఆవరణలో అంతర్జాతీయ యోగా దినోత్సవ వేడుకలను పాఠశాల యాజమాన్యం ఆధ్వర్యంలో వైభవంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల డైరెక్టర్ కేకే జీన్సీజయరాజన్, పాఠశాల హెచ్ఎం, యోగా మాస్టర్ సుజయ్ కుమార్, పాఠశాల ఐఐటి ఇంచార్జ్ ప్రసాద్, ప్రైమరీ ఇన్చార్జి రాధిక మేడం, పాఠశాల పిఈటి రమేష్ పాల్గొన్నారు.

**మిర్యాలగూడ కోర్టు ఆవరణలో బార్ అసోసియేషన్**



మిర్యాలగూడ కోర్టు ఆవరణలో బార్ అసోసియేషన్, మండల న్యాయ సేవాధికార సంస్థ సంయుక్త ఆధ్వర్యంలో ఆదివారం ప్రపంచ యోగా దినోత్సవం ఉత్సాహంగా నిర్వహించారు. యోగా గురువు రంగ సిద్దయ్య పర్యవేక్షణలో న్యాయమూర్తులు, న్యాయవాదులు, కోర్టు సిబ్బంది మరియు ప్రజలు వివిధ యోగాసనాలను సాధన చేశారు. ఈ సందర్భంగా ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి పి.పవన్ కుమార్ మాట్లాడుతూ ఆధునిక వైద్యశాస్త్రం పరిష్కరించలేని ఎన్నో ఆరోగ్య సమస్యలకు యోగా ఒక అద్భుతమైన మార్గమని, దీని విశిష్టతను ప్రపంచం గుర్తించిందన్నారు.ఈ కార్యక్రమంలో ఇసరం కరుణాకర్, రాయారపు భాస్కర్, రెడ్డిపల్లి సైదులు, మేక కుమార్ రెడ్డి, కళ్యాణ్ బాబు, ప్రసాద్, కొంక వెంకన్న, బాలునాయక్, మాతంగి సైదులు, కోర్టు సిబ్బంది దైద శ్రీనివాస్, దైద నాగేందర్, న్యాయ సేవాధికార సంస్థ సభ్యులు మేడి మహేశ్వరి పాల్గొన్నారు.



**ప్రజాపక్షం/మోతె :** యోగతో సకల రోగాలు మాయం అవుతాయని ఎస్ఐ అజయ్ కుమార్ అన్నారు. ఆదివారం మండల కేంద్రంలో పోలీస్ స్టేషన్లో సిబ్బందితో జాతీయ యోగ దినోత్సవం సందర్భంగా యోగ చేసి యోగ ప్రత్యేకతను చెప్పారు. ఈ కార్యక్రమంలో సిబ్బంది శ్రీనివాస్, శ్రీకాంత్, కోటేశ్వరరావు, రామారావు, రేఖ పాల్గొన్నారు.

**ప్రజాపక్షం/నడిగూడెం:** మండల పరిధిలోని సిరిపురం





గ్రామానికి చెందిన ప్రాథమిక ఆరోగ్యం ఆధ్వర్యంలో అంతర్జాతీయ యోగా దినోత్సవం ఘనంగా నిర్వహించారు. ఆదివారం యోగా దినోత్సవం సందర్భంగా యోగాసనాలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆశా వర్కర్లు, ధన లక్ష్మి, అరుణ, ఉమా గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

**ప్రజాపక్షం/నేరేడుచర్ల:** సంపూర్ణ అరోగ్యానికి యోగా దివ్య ఔషదంగా పనిచేస్తుందని నేరేడుచర్ల మున్సిపల్ చైర్మన్ కొణతం చిన్న వెంకటరెడ్డి, కమిషనర్ నాగరాజు లు అన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ యోగాను నిత్య జీవితంలో భాగం చేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ సిబ్బంది, ఆర్పీలు,



విద్యార్థులు పాల్గొన్నారు.

**ప్రజాపక్షం/పెన్‌పహాడ్ :** భారతదేశం ప్రపంచానికి అందించిన అమూల్యమైన కానుక యోగ అని మండల వైద్యాధికారి డాక్టర్ రాజేష్ అన్నారు. ఆదివారం మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో అంతర్జాతీయ యోగా దినోత్సవ వేడుకులను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆయుష్ వైద్యాధికారి డాక్టర్ రామ్‌ప్రసాద్, యోగా శిక్షకులు సుదర్శన్ రెడ్డి, మమత, ఆరోగ్య విస్తరణ అధికారులు తాడూరి వెంకన్న, ప్రభాకర్, స్వర్ణ



లత, వెంకటరమణ, దుర్గాభవాని పాల్గొన్నారు.

**ప్రజాపక్షం/రామన్నపేట :** 12వ అంతర్జాతీయ యోగా దినోత్సవ సందర్భంగా రామన్నపేట మండలం జూనియర్ కళాశాలలో ఆదివారం నిర్వహించిన అంతర్జాతీయ యోగా దినోత్సవంలో బిజెపి మండల అధ్యక్షులు బండ మధుకర్ రెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించినటువంటి యోగా కార్యక్రమంలో యోగా గురువు బొడ్డుపెల్లి సైదులు మరియు బిజెపి నకిరేకల్ ఇన్చార్జి నకిరేకంటి మొగులయ్య రామన్నపేట మండల సర్పంచ్ గరికే సత్యనారాయణ మాట్లాడుతూ మానసిక ప్రశాంతత యోగా చేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో స్టేట్ కౌన్సిల్ నెంబర్ వనం అంజయ్య, మండల ఇంచార్జ్ కొరివి శంకర్, మిరియాల మల్లేష్, దావూరి వెంకటేష్, కట్ట యాదయ్య, మండల ప్రధాన కార్యదర్శి మండల ప్రధాన కార్యదర్శి సత్యనారాయణ పాల్గొన్నారు.



**ప్రజాపక్షం/కొండమల్లేపల్లి;** అంతర్జాతీయ యోగా దినోత్సవాన్ని మండల కేంద్రంలోని రెయిన్‌బో ఇంగ్లీష్ మీడియం పాఠశాలలో ఆదివారం నిర్వహించారు. యోగా దినోత్సవాన్ని పురస్కరించుకొని విద్యార్థిని, విద్యార్థులు రకరకాల యోగాసనాలతో వివిధ భంగిమలలో ఆసనాలు చేశారు. పాఠశాల ప్రిన్సిపల్ ఫర్హీన్ సుల్తానా, ఉపాధ్యాయులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.



**ప్రజాపక్షం /రామన్నపేట :** బోగారం గ్రామంలోని స్థానిక ప్రభుత్వ పాఠశాలలో అంతర్జాతీయ యోగా దినోత్సవ వేడుకలు ఆదివారం ఘనంగా జరిగాయి. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధాన ఉపాధ్యాయులు ముస్కు వెంకట్ రెడ్డి, గ్రామ వార్డు సభ్యులు నేరటి మౌనిక సురేష్ యాదవ్, అమ్మ ఆదర్శ పాఠశాల చైర్మన పబ్బు జ్యోతి పాల్గొన్నారు.




**ప్రజాపక్షం/హాలియా:** యోగ దినోత్సవం పురస్కరించుకొని హాలియాలోని వివిధ పాఠశాలల్లో యువత,విద్యార్థులు, వ్యాపారులు యోగా దినోత్సవ కార్యక్రమంలో పాల్గొన్నారు.ఆదివారం యోగా దినోత్సవం పురస్కరించుకొని హాలియాలోనే శ్లోక, లక్ష్మి నరసింహ ఫంక్షన్ హాల్ లో ఏర్పాటుచేసిన యోగ కార్యక్రమాల్లో యువత పెద్ద ఎత్తున పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా రైస్ మిల్లర్స్ అసోసియేషన్ గౌరవ అధ్యక్షులు చిట్టిపూలు యాదగిరి,నిమ్మల లక్ష్మారెడ్డి, పేలపూడి బాలకృష్ణ, ప్రభాకర్ రెడ్డి, వెంకటనారాయణ రెడ్డి,వెంకట్ రెడ్డి,శ్రీనివాసులు పాల్గొన్నారు.



**ప్రజాపక్షం/హుజూర్‌నగర్:** పట్టణంలోని పోస్ట్ ఆఫీస్‌లో నేషనల్ యోగాడేను పురస్కరించుకుని పోస్ట్‌మాస్టర్ వీరా రెడ్డి ఆధ్వర్యంలో ఆదివారం యోగాడేను ఘనంగా నిర్వహించారు. అనంతరం లోగోను ఆవిష్కరణ చేశారు. ఈ కార్యక్రమంలో పోస్టల్ అసిస్టెంట్ దొంతగాని శ్యామ్‌సన్, అశోక్, ఎంఎ మతిన్, పోస్ట్ సిబ్బంది నరేందర్, శివ, బాల కోటయ్య, వెంకటేష్, రాజేష్, ఉదయ్, శిరీష పాల్గొన్నారు.



**ప్రజాపక్షం/కోదాడ:** అంతర్జాతీయ యోగా దినోత్సవాన్ని కోదాడ కోర్టులో ఆదివారం ఘనంగా జరుపుకున్నారు. కోదాడ సీనియర్ సివిల్ జడ్జి కె.సురేష్, అదనపు జూనియర్ సివిల్ జడ్జి ఉమర్, న్యాయవాదులు యోగాసనాలు, ప్రాణాయామం చేశారు.

**ప్రజాపక్షం/నందికొండ:** అంతర్జాతీయ యోగా దినోత్సవాన్ని పురస్కరించుకుని సాగర్ లోని ప్రముఖ బౌద్ధ పర్యాటక క్షేత్రం బుద్ధవనంలో ఆదివారం యోగా దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు.ఆహ్లాదకరమైన వాతావరణంలో జరిగిన ఈ కార్యక్రమంలో విద్యార్థులు, ఎన్‌సీసీ క్యాడెట్లు, ఉపాధ్యాయులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.ఈ కార్యక్రమంలో జిల్లా 31వ బెటాలియన్‌కు చెందిన సుబేదార్ మేజర్ మాధవరావు పాల్గొన్నారు. అనంతరం బుద్ధ





వనం ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ శాసన మరియు ఎస్టేట్ ఆఫీసర్ రవిచంద్ర మాట్లాడుతూ, ప్రశాంతతకు ప్రతీక అయిన బుద్ధవనంలో అంతర్జాతీయ యోగా దినోత్సవ వేడుకలు నిర్వహించడం సంతోషకరమని పేర్కొన్నారు.

**ప్రజాపక్షం/సూర్యాపేట టౌన్ :** యోగతో సంపూర్ణ ఆరోగ్యంగా ఉండొచ్చని మున్సిపల్ చైర్‌పర్సన్ మొరిశెట్టి నివేదిత లక్షాది అన్నారు. ఆదివారం జిల్లా కేంద్రంలోని కిరాణ మర్చంట్ అసోసియేషన్ ప్రాంగణంలో యోగా గురువు రూప ఆధ్వర్యంలో అంతర్జాతీయ యోగా డే సందర్భంగా యోగాలో పాల్గొని ఆమె మాట్లాడారు. ఈ కార్యక్రమంలో మొరిశెట్టి లక్షాది, గునగంటి సతీష్, కిరాణం మర్చంట్ అధ్యక్షులు వెన్న రామచంద్రారెడ్డి, తెరాస నాయకులు సవరాల సత్యనారాయణ, బొమ్మిడి లక్ష్మి నారాయణ, వీరవెల్లి జనార్ధన్, యాదగిరి, వీరవెల్లి గిరి పాల్గొన్నారు.



**ప్రజాపక్షం/దేవరకొండ;** దేవరకొండ స్పోర్ట్స్ అసోసియేషన్ భవనంలో ఆదివారం అంతర్జాతీయ యోగా దినోత్సవం, ఫాదర్స్ డే వేడుకలు ఘనంగా నిర్వహించారు. యోగా గురువులు ఓంకారం, వెంకటేశ్వర్లు విద్యార్థులచే యోగాసనాలు వేయించి యోగా వివరించారు.ఈకార్యక్రమంలో ప్రధాన కార్యదర్శి శ్రీధర్‌గౌడ్, కోశాధికారి కృష్ణ కిషోర్, భాస్కర్, సురేష్, గోపి, వెంకన్న సురేష్, రాజేష్, మురళి, జ్యోతి, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.



**ప్రజాపక్షం/ నల్లగొండ టౌన్:** ప్రపం చ యోగ దినోత్సవం సందర్భంగా ఆదివారం పట్టణంలోని రవీంద్ర నగర్ కాలనీలో గల ఫణి విహార సెంటర్లో వేడుకలను ఘనంగా నిర్వహించారు.ఈ కార్యక్రమంలో యోగ గురువు నాగేశ్వర రావు, ఫనీవిహార్ ఇంచార్జ్ బోనం మంగా రెడ్డిలు ముఖ్య అతిథులుగా హాజరై జ్యోతి ప్రజ్వలన చేసి యో గ గురువులను సన్మానించారు.ఈ కార్యక్రమంలో జోగా రెడ్డి, వెంకటాచారి,శ్రీ సత్య సాయి యోగ సేవ కేంద్రం అధ్యక్షులు డాక్టర్ నీలకంఠం శేఖర్,యాలాద్రి, గౌతమి, సురేఖ,శోభ,ప్రభావతి,సునీత,రాధిక పాల్గొన్నారు.

ప్రజాపక్షం/యాదాద్రి : 12వ అంతర్జాతీయ యోగా దినోత్సవం సందర్భంగా ఆదివారం రాయగిరిలోని సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయం (ఐడిఓసి) ప్రాంగణంలో సామూహిక యోగా ప్రదర్శన కార్యక్రమం ఘనంగా నిర్వహించబడింది. జిల్లా కలెక్టర్ మరియు జిల్లా మేజిస్ట్రేట్ ఆదేశాల మేరకు నిర్వహించిన ఈ కార్యక్రమంలో జిల్లా రెవెన్యూ అధికారి , డిప్యూటీ చీఫ్ ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ (సెరికల్చర్), నర్సింగ్ కళాశాల ప్రిన్సిపాల్ మరియు విద్యార్థులు, ఎస్సీ కార్పొరేషన్ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్, ఫుడ్ సేఫ్టీ అధికారి తదితరులు పాల్గొన్నారు. అదేవిధంగా జిల్లా వైద్య మరియు ఆరోగ్య శాఖ తరపున జిల్లా వైద్య మరియు ఆరోగ్య అధికారి డా.మనోహర్, ఎన్‌సిడి ప్రోగ్రామ్ ఆఫీసర్ డా.వీణ, ప్రోగ్రామ్ ఆఫీసర్ వంశీకృష్ణ, వైద్య మరియు ఆరోగ్య శాఖ అధికారులు, సిబ్బంది, ఆయుష్ శాఖ అధికారులు మరియు సిబ్బంది పెద్ద సంఖ్యలో పాల్గొని యోగా ఆసనాలు నిర్వహించారు.

# జయశంకర్ సార్ సేవలు చిరస్మరణీయం







**ప్రజాపక్షం/ మిర్యాలగూడ:** తెలంగాణ సిద్ధాంతకర్త, ఉద్యమ ప్రేరణకర్త, మహనీయుడు ప్రొఫెసర్ కొత్తపల్లి జయశంకర్ వర్ధంతిని పురస్కరించుకొని ఆదివారం మిర్యాలగూడ పట్టణంలోని జయశంకర్ విగ్రహానికి శాసనసభ్యులు బత్తుల లక్ష్మారెడ్డి పూలమాలలు వేసి ఘనంగా శ్రద్ధాంజలి ఘటించారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ, ప్రత్యేక తెలంగాణ రాష్ట్ర సాధన కోసం తన జీవితాంతం అంకితభావంతో కృషి చేసిన మహోన్నత వ్యక్తి జయశంకర్ అని కొనియాడారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు, ప్రజాప్రతినిధులు, కార్యకర్తలు, అభిమానులు, పట్టణ ప్రముఖులు తదితరులు పాల్గొన్నారు.



**బంజారా ఉద్యోగుల సంఘం ఆధ్వర్యంలో...**

ప్రొఫెసర్ జయశంకర్ వర్ధంతి సందర్భంగా బంజారా ఉద్యోగుల సంఘం ఆధ్వర్యంలో ఆదివారం పట్టణంలోని ఆయన విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో బంజారా ఉద్యోగుల సంఘం నాయకులు, నల్గొండ జిల్లా సర్వశిక్ష అభియాన్ అడిట్ కమిటీ ఆఫీసర్ బాలాజీ నాయక్, ఎంఈఓ వెంకన్న నాయ క్, ప్రధానోపాధ్యాయులు భీమ్లా నాయక్, బంజారా ఉద్యోగుల సంఘం నాయకులు తిరుపతి నాయక్ పాల్గొన్నారు.

**ప్రజాపక్షం/ మిర్యాలగూడ:** స్వరాష్ట్ర ఉద్యమ సిద్ధాంత కర్త ప్రొఫెసర్ కొత్తపల్లి జయశంకర్ సార్ వర్ధంతి వేడుకలు మిర్యాలగూడ పట్టణ బీఆర్ఎస్ ప్రధాన కార్యాలయంలో ఆదివారం ఘనంగా జరిగాయి. ఈ సంస్మరణ సభలో మాజీ ఎమ్మెల్యే తిప్పన విజయసింహారెడ్డి ముఖ్య భూమిక పోషించారు. పార్టీ శ్రేణులతో కలిసి ఆయన జయశంకర్ సార్ చిత్రపటానికి పుష్పాంజలి ఘటించారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే తిప్పన విజయసింహారెడ్డి వెంట బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు నల్లమోతు సిద్ధార్థ, తెలంగాణ ఉద్యమ నాయకులు అన్నభీమోజు నాగార్జునాచారి పాల్గొన్నారు. ఈ శ్రద్ధాంజలి సభలో బీఆర్ఎస్ పార్టీ ముఖ్య నేతలు ఎండి ఇలియాస్, తీరంశెట్టి కోటేశ్వరరావు, తిరుమలగిరి వజ్రం, గంగుల బిక్షం, పునాటి లక్ష్మీనారాయణ, కోలా రామస్వామి, శ్రీనివాసరావు పాల్గొన్నారు.



**ప్రజాపక్షం/నేరేడుచర్ల:** పట్టణంలోని ఆదివారం ప్రొఫెసర్ జయశంకర్ వర్ధంతి కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈసందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలలువేసి నివాళులర్పించారు. అనంతరం పలువురు నాయకులు మాట్లాడుతూ తెలంగాణ సిద్దార్ధ కర్త, రాష్ట్ర ఏర్పాటుకు తన జీవితాన్ని దారబోసిన కర్మయోగి ప్రొఫెసర్ జయశంకర్ సేవలు చిరస్మరణీయమన్నారు. ఈ కార్యక్రమంలో దూళిపాళ ధనుంజయనాయుడు, ఆకారపు వెంకటేశ్వర్లు, పల్లెపంగు నాగరాజు, రాపోలు నవీన్, బొడ్డుపల్లి సుందరయ్య, చిలకరాజు శ్రీను, ఇంజమూరి రాములు, రావుల సత్యం, పరికే భరత్, నీలా రామ్మూర్తి, భాస్కర్ పాల్గొన్నారు.

**ప్రజాపక్షం/కోదాడ:** తెలంగాణ తొలి మలిదశ ఉద్యమాలకు స్ఫూర్తినిచ్చిన మహనీయుడు జయశంకర్‌సార్ అని మాజీ ఎమ్మెల్యే బొల్లం మల్లయ్యయాదవ్ కొనియాడారు. ఆదివారం జయశంకర్ సార్ వర్ధంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలలువేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఉద్యమనేత కెసిఆర్‌కు వెన్నుదన్నుగా ఉండి రాష్ట్ర ఆవిర్భానికి ప్రధాన కారకుడు అయ్యాడని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పట్టణ అధ్యక్షులు ఎస్‌కె నయీం, కౌన్సిలర్ చీమ నరేష్, సంపేట ఉపేందర్, గట్ల కోటేశ్వరరావు, రాజేష్, కరిముల్లా బాబా, చలిగంటి వెంకట్, నాగేశ్వరరావు, బత్తుల ఉపేందర్, సుందర్‌బాబు, లక్ష్మ య్య, నర్స య్య పాల్గొన్నారు.

# యోగాతోనే ఆరోగ్యవంతమైన సమాజం

## ప్రతి ఒక్కరూ యోగా,ఫిట్‌నెస్‌కు ప్రాధాన్యత ఇవ్వాలి జిల్లా కలెక్టర్ చంద్రశేఖర్ పిలుపు



**ప్రజాపక్షం/నల్లగొండ :** యోగాను ప్రపంచానికి పరిచయం చేసిన గొప్ప దేశం భారతదేశమని, నేడు ప్రపంచవ్యాప్తంగా యోగా ప్రాముఖ్యతను గుర్తించి అనుసరిస్తున్నారని జిల్లా కలెక్టర్ బి.చంద్రశేఖర్ అన్నారు.ఆదివారం 12వ అంతర్జాతీయ యోగా దినోత్సవం సందర్భంగా పతంజలి సంస్థ, ఆయుష్ శాఖ, జిల్లా క్రీడా శాఖ సంయుక్త ఆధ్వర్యంలో మేకల అభినవ్ స్టేడియంలో నిర్వహించిన యోగా దినోత్సవ కార్యక్రమానికి జిల్లా కలెక్టర్ ముఖ్యఅతిథిగా హాజరై యోగాసనాలు వేశారు.అనంతరం కలెక్టర్ మాట్లాడుతూ, ప్రతి రోజూ 15 నుంచి 20 నిమిషాల పాటు యోగా చేయడం ద్వారా శారీరక, మానసిక ఆరోగ్యాన్ని కాపాడుకోవచ్చన్నారు. ప్రస్తుతం శారీరక శ్రమ తగ్గడం, ఆహారపు అలవాట్లలో మార్పుల వల్ల అనేక వ్యాధులు వస్తున్నాయని, యోగా, వ్యాయామం, ఫిట్‌నెస్‌కు ప్రతి ఒక్కరూ ప్రాధాన్యత ఇవ్వాలని సూచించారు.ఈ సందర్భంగా పతంజలి సంస్థ ప్రతినిధి కర్నాటి విజయకుమార్ యోగా ప్రాముఖ్యతను వివరించారు. కార్యక్రమంలో యోగా గురువులను, సేవలందించిన పలువురిని జిల్లా కలెక్టర్ సన్మానించారు.అనంతరం అంతర్జాతీయ ఒలింపిక్ డే సందర్భంగా నిర్వహించిన ర్యాలీని జిల్లా కలెక్టర్ జెండా ఊపి ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో అదనపు ఎస్‌పి రమేష్,స్థానిక సంస్థల ఇన్‌చార్జ్ అదనపు కలెక్టర్ వై.అశోక్ రెడ్డి,జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ హఫీజ్ ఖాన్,వైద్యాధికారి రాహుల్,జిల్లా క్రీడల అధికారి అక్బర్ అలీ,నల్లగొండ మున్సిపల్ కార్పొరేషన్ కమిషనర్ శరత్ చంద్ర,పతంజలి సంస్థ శ్యాంసుందర్,ఆయుష్ శాఖ సుభాషిని,స్థానిక కార్పొరేటర్ సుభాష్,క్రీడాశాఖ అధికారులు,ప్రతినిధులు, యోగా గురువులు,విద్యార్థులు, క్రీడాకారులు, తల్లిదండ్రులు పాల్గొన్నారు.







## నూతనపట్టు వస్త్రాలంకరణ

**ప్రజాపక్షం/నడిగూడెం:** మండలలోని శ్రీరంగాపురం గ్రామానికి చెందిన కాంగ్రెస్ నాయకులు వీరబాబు అనిత దంపతుల కుమార్తె భవ్యశ్రీ, వేదశ్రీ ల పట్టు వస్త్రాలంకరణ కార్యక్రమానికి హాజరై చిన్నారులను ఆశీర్వదించారు. అనంతరం గ్రామంలోని శ్రీ ఆంజనేయ స్వామి, సాయిబాబా దేవాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో నడిగూడెం సొసైటీ చైర్మన్ కొల్లు రామారావు, నడిగూడెం సర్పంచ్ దున్న శ్రీనివాస్, కాంగ్రెస్ పార్టీ నాయకులు దేవబత్తిని రమేష్ ప్రసాద్, బారి వెంకటేశ్వర్లు, బండారు శ్రీనివాస్, చాపల సత్యం, కాసాని హుస్సేన్ పాల్గొన్నారు.

## పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం

**ప్రజాపక్షం/బొమ్మలరామారం :** బొమ్మలరామారం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 2000/2001లో పదో తరగతి పూర్తి చేసుకున్న పూర్వ విద్యార్థులు 25 ఏళ్ల తర్వాత పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళన కార్యక్రమంలో కలుసుకున్నారు. తమకు విద్య నేర్పిన గురువులకు ప్రత్యేకంగా ఆహ్వానించి సత్కరించారు. తొలుత జ్యోతి ప్రజ్వలన చేసి సర్వేపల్లి రాధాకృష్ణ, సరస్వతి మాత చిత్ర పటాలకు పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు హనుమంత్ రెడ్డి, దశరథ, అంజయ్య, రాజయ్య, శేఖర్, శ్యాం పాల్గొన్నారు.

